# యషువ మెస్సీయ జన్మదినము ఏతనీమ్ 15

## The Date of Birth of Yahshua Messiah : Ethanim 15

డిశంబరు 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్టమస్ గూర్చి బోధించేవారికి ఆచరించేవారికి తెలుసు. బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కతోలిక్కులు గుడ్డిగా ప్రవేశపెట్టినదే గాని, చారిత్రాత్మిక ఋజువులు గాని వాక్యాధారములు గాని లేవు. **గనుక డిశంబర్ 25 అనునది వాక్య విరోదపు బోధ. ఇది ఆచార సాంప్రదాయం మాత్రమే.**

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి. దయతో వెనుక భాగములోని పటమును జాగ్రత్తగా పరిశీలించమనవి చేయుచున్నాను. **బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ యొక్క జననములు ఎలా ముడిపడియున్నవో అది ఎలా వేద సమ్మతమో గ్రహించగోరుచున్నాను.**

జెకర్యా **"అబీయా"** తరగతికి చెంది యాజక క్రమము జరిగించుచుండగా యావెదూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం **లూకా 1:5-23** నందు చదువగలము.

రాజైన దావీదు యాజకులను **24** తరగతులుగా విభజించినట్లు 1దినవృతాంతములు 24:7-18 ఋజువు పర్చుచున్నది. అందులో **"అబీయా"** తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది. అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్మూజ్ 16వ తేది నుండి 29వ తేదీ వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములలోనే యావెదూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదికి ఇల్లు చేరినాడు లూకా 1:23. అదే రోజు తన భార్య యైన ఎలీసబెత్ గర్భము ధరించి అయిదు నెలలు ఇతరులకు కంటపడకుండెను లూకా 1:24,25.

ఎలీసబెత్‌నకు ఆరవనెల సమయంలో కన్య మరియకు మెస్సీయ జననవార్త గాబ్రియేలను యావెదూత ద్వారా తెలుపబడెను **లూకా 1:26-38.** వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

**ఎలీసబెత్**

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీమ్ | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవ్ | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 8. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

**బాప్తిస్మమిచ్చే యోహాను బైబిలు క్యాలెండరు ప్రకారం 2వ నెలయైన జీవ్ 14వ (ఏప్రిల్-మే) తేదీన జన్మించినాడు**

**కన్య మరియ**

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 3. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాన్ | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజ్ | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీమ్ | 15 దినములు |
| | | | 280 దినములు |

**మెస్సీయ బైబిలు క్యాలెండరు ప్రకారం 7వ నెలయైన ఏతనీమ్ 15వ (సెప్టెంబర్-అక్టోబర్) తేదీన జన్మించినాడు**

**ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎన్నడూ డిశంబర్‌లో రాదు.
గనుక డిశంబరు 25న మెస్సీయ పుట్టలేదని వాక్యము చెప్పుచున్న నగ్న సత్యము
మీకు వాక్యం కావాలా? ఆచారం కావాలా? మీరే నిర్ణయించుకోండి.**

### యషువ మెస్సీయ జననమును తెలుపు పట్టీ, ఇంగ్లీషు నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రూ నెలలు (బైబిలు నెలలు)

| మార్చి-ఏప్రిల్ | ఏప్రిల్-మే | మే-జూన్ | జూన్-జూలై | జూలై-ఆగష్టు | ఆగష్టు-సెప్టెంబర్ | సెప్టెంబర్-అక్టోబర్ | అక్టోబర్-నవంబర్ | నవంబర్-డిసెంబర్ | డిసెంబర్-జనవరి | జనవరి-ఫిబ్రవరి | ఫిబ్రవరి-మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్టము | అషాడము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయుజము | కార్తీకము | మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30<br>1దిన॥ 27:2 | 2వ నెల 29<br>1దిన॥ 27:4 | 3వ నెల 30<br>1దిన॥ 27:5 | 4వ నెల 29<br>1దిన॥ 27:7 | 5వ నెల 30<br>1దిన॥ 27:8 | 6వ నెల 29<br>1దిన॥ 27:9 | 7వ నెల 30<br>1దిన॥ 27:10 | 8వ నెల 29<br>1దిన॥ 27:11 | 9వ నెల 30<br>1దిన॥ 27:12 | 10వ నెల 29<br>1దిన॥ 27:13 | 11వ నెల 30<br>1దిన॥ 27:14 | 12వ నెల 29<br>1దిన॥ 27:15 |
| నీసాన్<br>ఎస్తేరు 3:7 | జీవ్<br>1రాజులు 6:1 | సీవాన్<br>ఎస్తేరు 8:9 | తమ్మూజ్<br>జెకర్యా 8:19 | అవ్<br>ఎజ్రా 7:9 | ఏలూల్<br>నెహెమ్యా 6:15 | ఏతనీమ్<br>1రాజులు 8:2 | బూల్<br>1రాజులు 6:38 | కిస్లేవ్<br>నెహెమ్యా 1:1 | టెబేత్<br>ఎస్తేరు 1:6 | శెబాట్<br>జెకర్యా 1:7 | అదార్<br>ఎస్తేరు 3:7 |

### రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1 దినవృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయొరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | **అబీయా** | యేషూవ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము | హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హేజీరు | హప్పిస్సేను | పెతహయా | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| | | | | | | | లూకా 1:5<br>లూకా 1:8 | ఎలీసబెత్‌కు<br>మొదటి నెల | | ఎలీసబెత్‌కు<br>రెండవ నెల | | ఎలీసబెత్‌కు<br>మూడవ నెల | | ఎలీసబెత్‌కు<br>నాల్గవ నెల | | ఎలీసబెత్‌కు<br>ఐదవ నెల | | ఎలీసబెత్‌కు<br>ఆరవ నెల | | ఎలీసబెత్‌కు<br>ఏడవ నెల | | ఎలీసబెత్‌కు<br>ఎనిమిదివ నెల | |
| ఎలీసబెతకు<br>తొమ్మిదవ నెల | | ఎలీసబెతకు<br>పదియవ నెల | | | | | | | | | | | | | | | | కన్యమరియకు<br>మొదటి నెల | | కన్యమరియకు<br>రెండవ నెల | | కన్యమరియకు<br>మూడవ నెల | |
| కన్యమరియకు<br>నాల్గవ నెల | | కన్యమరియకు<br>ఐదవ నెల | | కన్యమరియకు<br>ఆరవ నెల | | కన్యమరియకు<br>ఏడవ నెల | | కన్యమరియకు<br>ఎనిమిదివ నెల | | కన్యమరియకు<br>తొమ్మిదవ నెల | | కన్యమరియకు<br>పదియవ నెల | | | | | | | | | | | |

Designed by
Bro. ISAAC E. KUSUMA
MALKIPURAM - 533 253

ఎలీసబెత్ అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదిన బాప్తిస్మమిచ్చె యోహానుకు జన్మనిచ్చినది.
కన్య మరియ టెబేత్ అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీమ్ / టిష్రి అనే 15వ తేదీన లోక రక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చినది

**మిషలేని పాపములో (యోహాను 15:22) జీవించక , బుద్ధిపూర్వకంగా పాపము చేయక (హెబ్రీ 10:26) సత్యాన్వేషులై సత్యమును వెంబడించండి.**

**A.O.T.L.E - INDIA** MALIKIPURAM - 533 253, 08862 - 227613, 9908831613, www.aotle-india.org E-mail: isaacekusuma@gmail.com